## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:63 | volume::1, Issue:63 | సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00







### అసలు విషయం గ్రహించాకే నాగార్జున ఆ పనిచేశారు

## ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో హైడ్రా అధికారులు పునరుద్ధరించిన బతుకమ్మకుంటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా చర్యలతో బతుకమ్మ కుంటకు మళ్లీ జనం వస్తున్నారని అన్నారు. రూ.7.40 కోట్లతో బతుకమ్మకుంటను అద్భుతంగా సుందరీకరణ చేశారని కొనియాడారు. వీహెచ్ బతుకమ్మ కుంట కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. అందరి కోరిక మేరకు బతుకమ్మ కుంటకు వీ.హనుమంత రావు పేరు పెడతామని కీలక ప్రకటన చేశారు. ఈ రోజు సంతోషకరమైన పర్వదినం. నేను హైడ్రా స్టార్ట్ చేసినప్పుడు చాలా మంది చాలా రకంగా మాట్లాడారు. హైడ్రా తీసుకొచ్చి మంచిపని చేస్తుంటే బురదజల్లారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కు చెరువులు, మూసీ నది గొప్ప వరమని అన్నారు. కానీ చెరువులు, మూసీ నది కబ్జాకు గురై వరద సమస్య పెరిగిందని అన్నారు. చెరువులు, మూసీలోని కబ్జాలు హైదరాబాద్‌కు శాపంగా మారాయని చెప్పారు. మూసీ పరివాహకంలోని పేదల పట్ల తనకు సంపూర్ణ అవగాహన, సానుభూతి ఉందని అన్నారు. తాను పేదలకు మేలు చేయాలనుకునే వ్యక్తిని అని.. ఎప్పటికీ నష్టం, అన్యాయం చేయబోను అని స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంత పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. మూసీ నది పునరుజ్జీవంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అందరూ సహకరిస్తేనే ప్రభుత్వం చేయాలనుకున్నది సాధ్యమవుతుందని చెప్పారు. హైటెక్ సిటీలోని తుమ్మడికుంట కూడా ఆక్రమణకు గురైంది. అదే కుంటలో అక్కినేని నాగార్జున ఎన్ కన్వేన్షన్ హాల్ కట్టారు. హైడ్రా కూల్చివేసి, వివరించిన తర్వాత నాగార్జున వాస్తవం గ్రహించారు. స్వయంగా రెండు ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. బతుకమ్మకుంట లాగే నగరంలోని చాలా చెరువులను కాపాడి.. పూర్వవైభవం తీసుకొస్తామని కీలకహాప్రకటన చేశారు.

## ఆసియా కప్ ఫైనల్లో భారత్ విజయం



ఆసియా కప్‌ను భారత్ గెలుచుకుంది. ఫైనల్‌లో పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించిన టీం ఇండియా. ఈ టోర్నమెంట్‌లో ఆ జట్టుకు ఇది తొమ్మిదవ టైటిల్ విజయం. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న భారత్. పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లతో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. భారత్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యాన్ని 20వ ఓవర్ నాలుగో బంతికి చేరుకుంది. రింకు సింగ్ ఫోర్ కొట్టి భారత్‌కు విజయాన్ని అందించాడు. తిలక్ వర్మ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13వ ఓవర్లో సంజు శాంసన్ 24 పరుగులు చేసి అబ్రార్ అహ్మద్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. దీంతో అబ్రార్ తిలక్, శాంసన్‌ల యాభై పరుగుల భాగస్వామ్యాన్ని బ్రేక్ చేశాడు. పవర్ ప్లేలో శుభ్మాన్ గిల్ 12 పరుగులకు, సూర్యకుమార్ యాదవ్ 1 పరుగులకు, అభిషేక్ శర్మ 5 పరుగులకు ఔట్ అయ్యారు. మొత్తానికి ఆసియా కప్ లో మూడోసారి పాక్ పై భారత్ విజయం సాధించి, ఆసియా కప్ ను గెలుచుకుంది.

## ఈ బాధ భరించలేనిది...




తమిళనాడులోని కరూర్ కన్నీరుపెడుతోంది. రాజకీయ నాయకుడిగా మారిన అభిమాన హీరోను చూడటానికి కరూర్ ప్రజలు పోటెత్తారు. అయితే, కార్నర్ మీటింగ్ కాస్తా, మృత్యుక్షేత్రంగా మారింది. 39 కుటుంబాల్లో తీరని వేదన మిగిలింది. తమిళనాడులోనే కాదు, యావత్ దేశంలోనూ విషాదం నింపింది. తమిళనాడులోని కరూర్‌లో టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో శనివారం రాత్రి తొక్కిసలాట జరిగింది.. ఈ ఘటనలో ఇప్పటివరకు 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర విషాదంలో 10 మంది చిన్నారులు, 18 మంది మహిళలు ప్రాణాలు కోల్పోయారు.. ఇంకా కరూర్‌లోని వివిధ ఆస్పత్రుల్లో 95 మందికి చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. కాగా కరూర్ తొక్కిసలాట ఘటనపై స్పందించిన తన హృదయం ముక్కలైందంటూ పేర్కొన్నారు. దుఃఖం, బాధలో మునిగిపోయానని ఈ బాధ భరించలేనిది. వర్ణించలేనిది అంటూ ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం కరూర్ బాధితులకు టీ వి కే విజయ్ పరిహారం ప్రకటించారు. చనిపోయినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.2 లక్షల పరిహారం అందించనునట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు.

## ఊహించని విషాదం..

## టెంకాయ ప్రాణం తీసింది

ట్రైన్‌లోంచి విసిరేసిన టెంకాయ బయట వెళుతున్న ఓ వ్యక్తి ప్రాణం తీసింది. ఈ సంఘటన మహారాష్ట్రలో ఆదివారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే వాసాయ్, పంజు ఐలాండ్‌కు చెందిన సంజయ్ భోయిర్ అనే యువకుడు శనివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో నాయ్‌గావ్ రైల్వే స్టేషన్ దగ్గర రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్నాడు. రోడ్డు పక్కనే రైల్వే బ్రిడ్జి ఉంది. అతడు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో రైలులోంచి ఓ వ్యక్తి పూజల కోసం ఉపయోగించిన వస్తువులు ఉన్న మూటను బయటకు విసిరేశాడు. ఆ మూటలో టెంకాయ కూడా ఉంది. ఆ మూట నేరుగా వచ్చి సంజయ్ తలపై పడింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్థానికులు అతడ్ని హుటాహుటిన డీఎమ్ పెటిట్ ఆస్పత్రికి తరలించారు. సంజయ్ పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబసభ్యులు అక్కడినుంచి ముంబైలోని ఓ పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు అతడ్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, తలకు బలమైన గాయం అయి రక్తం బాగా పోవటంతో చికిత్స పొందుతూ ఆదివారం అతడు చనిపోయాడు. సంజయ్ మరణంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రైలు నుంచి వస్తువులు బయటపడేసే వారిపై రైల్వే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్‌హాచేస్తున్నారు

## నాటో సెక్రటరీ జనరల్ ఆరోపణలు నిరాధారం




న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోన్ ద్వారా రష్యా అధ్యక్షులు పుతిన్‌తో సంభాషించారని, ఉక్రెయిన్‌పై వ్యూహాన్ని వివరించాలని అడిగారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్టే చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఈ ఆరోపణలు 'నిజంగా తప్పు, పూర్తిగా నిరాధారం' అని పేర్కొంది. ముఖ్యమైన సంస్థ అయిన నాటోకు నాయకత్వం వహిస్తున్న వారు మరింత బాధ్యత, బహిరంగ ప్రకటనల్లో ఖచ్చితత్వం ప్రదర్శిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపింది. ఇటీవల జరిగిన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రూట్టే మీడియాతో మాట్లాడుతూ 'భారత్‌పై అమెరికా సుంకాలు పెంచిన తరువాత ప్రధాని మోడీ పుతిన్‌తో మాట్లాడారు. రష్యాకు భారత్ మద్దతు ఇస్తుంది కాబట్టే తమపై సుంకాలను విధించారని,. అందువలన ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహాన్ని వివరించమని అడిగారు' అని తెలిపారు. దీపై కేంద్ర విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. రూట్టే చేసిన వ్యాఖ్యలు తమ దృష్టికి వచ్చాయని, ప్రధాని మోడీ ఎప్పుడూ పుతిన్‌తో ఆ విధంగా మాట్లాడలేదని స్పష్టం చేసింది. ప్రధానమంత్రి వ్యాఖ్యలను తప్పుగా సూచించడం, జరగని చర్చలను జరిగినట్లుగా సూచించే ఊహాజనిత, బాధ్యతలేని వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని విదేశాంగ శాఖ పేర్కొంది. 'ఇప్పటికే చెప్పినట్లుగా.. దేశ ఇంధన దిగుమతులు భారత వినియోగదారునికి సరసమైన ఇంధన ఖర్చులను నిర్ధారించడానికి ఉద్దేశించినవి. భారత్ తన జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది' అని విదేశాంగ శాఖ తెలిపింది.

## మీలాగ పారిపోలేదు

### విజయ్‌కు కనిమొళి కౌంటర్



తమిళనాట టీవీకే అధినేత విజయ్ చేపట్టిన శనివారం నాడు కరూర్ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 40 మంది మృత్యువాత పడటం రాజకీయ ప్రకంపనలకు తెరలేపింది. అసలు తొక్కిసలాట ఘటనకు డీఎంకేనే కారణమని, పోలీసులు లాఠీచార్జ్ చేయడం వల్లే ఇదంతా జరిగిందని విజయ్ విమర్శలు గుప్పించారు. అదే సమయంలో ఈ తొక్కిసలాట ఘటనపై విచారణను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌కు అప్పచెప్పాలని లేదా సీబీఐకి విచారణకు అప్పగించాలని విజయ్ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు విజయ్. తమిళనాడులో తొక్కిసలాటకు తమ పార్టీని బాధ్యుల్ని చేయడంపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. ' మీ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి భారీ ప్రాణ నష్టం వాటిల్లితే మీలాగా మేము పారిపోలేదు. ప్రభుత్వం నుంచి ఏం చేయాలో అది చేశాం' అంటూ విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి వెళ్లిపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇంత జరిగినా ఆ సమయంలో విజయ్ కనిపించకుండా పోయారని సెటైర్లుహావేశారు

## నాయకుల అంచనాలు తారుమారు..!

దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదన్నట్లు%శీ%ది. మండల వివిధ రాజకీయ పార్టీల నాయకుల పరిస్థితి. జెడ్పిటిసి,ఎంపిటిసి,ఎంపిపి,సర్పంచ్ పదవులపై ఆశలు పెంచుకున్న పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులకు సొంత గ్రామాల్లో రిజర్వేషన్లు అనుకూలించలేదని తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో నాయకుల అంచనాలు,జాతకాలు తారుమారై,వారి ఆశలు ఆడియాశలై అవిరైయ్యాయి. అనాదిగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినవారు పదవులపై ఆశలు పెంచుకొన్న వారికి రిజర్వేషన్లు ప్రతికూలంగా వచ్చాయి. కాగా ఖచ్చితంగా పార్టీ ఎవరినైనా ఎంపిటిసి అభ్యర్థిగా భావిస్తే వారికి అనుకూలమైన మరో స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. ఈ సారి ఎలాగైనా పదవులను దక్కించుకోవాలనుకునే నాయకుల అంచనాలు తలకిందులైయ్యాయి. జెడ్పీటీసీ,ఎంపీపీ పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు బిసి,ఓసి నాయకులకు సొంత గ్రామాల్లో ప్రతికూల రిజర్వేషన్లు రావడంతో వారు ఆందోళనకు గురైయ్యారు.



## భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా

ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉ ందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు

# ఘనంగా యుతి క్లినిక్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (వాన వార్త ప్రతినిధి)** ప్రజలకు ఆధునిక,నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్ సమీపంలో యుతి క్లినిక్‌ను ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సి.సురేష్ రెడ్డిలు హాజరయ్యారు.యుతి క్లినిక్స్‌ను ప్రముఖ వైద్యులు కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ డా.ద్రోణంరాజు విభు, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ హొడా.పుష్పక్ రెడ్డి చాడ, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, సెక్సాలజిస్ట్ డా.కంభంపాటి శ్రీనివాస్,కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా.కృష్ణ సంయుక్తంగా స్థాపించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండడం అత్యంత అవసరం,ఆధునిక సౌకర్యాలతో యుతి క్లినిక్స్‌ను ప్రారంభించడం గర్వించదగిన విషయం,బిజీ జీవితంలో సమయం దొరకని వారికి,సమగ్ర పరీక్షలు అవసరమైన వారికి ఈ క్లినిక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది,ఆరోగ్య సదుపాయాలు సమాజంలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఇలాంటి ప్రయత్నాలు మరింతగా జరగాలి అని అన్నారు.తరువాత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,హైదరాబాద్‌లో పెరుగుతున్న ఆరోగ్య అవసరాలకు తగిన విధంగా యుతి క్లినిక్స్ సమగ్ర వైద్య సేవలను అందించడం సంతోషకరం.ఆధునిక పరికరాలు,నిపుణులైన వైద్యుల సేవలు ఒకేచోట అందుబాటులో ఉండటం రోగులకు ఆశాజనకంగా ఉంటుంది అని పేర్కొన్నారు.మాజీ ఎంపీ సురేష్ రెడ్డి మాట్లాడుతూ,వైద్య సేవలు కేవలం ఇక్కడే కాకుండా నగరమంతా చేరేలా యుతి క్లినిక్స్ విస్తరించాలని ఆశిస్తున్నాను అన్నారు.క్లినిక్ ఫౌండర్స్ మాట్లాడుతూ,యుతి క్లినిక్స్‌లో ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు,నిపుణులైన వైద్యుల బృందం,ఆరోగ్య పరీక్షలు, ప్రత్యేక విభాగాల చికిత్సలు అన్నీ ఒకే చోట లభిస్తాయి,మా ప్రధాన లక్ష్యం ప్రజల,ఆరోగ్యం,సంక్షేమం,సమయానుకూల చికిత్స,రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాల ద్వారా సేవలను విస్తరించేందుకు కృషి చేస్తాము అని తెలిపారు.

## తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబాలను పట్టించుకోని ప్రభుత్వం



**–ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల పాదయాత్ర...**

**కీసర సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారుల రక్తాన్ని చిందించి, 1200 మంది పైగా అమరులై సాధించిన తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అమరుల కుటుంబాలకు ఎటువంటి చేయూతనివ్వలేదు,అంతేకాకుండా .కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల హామీలలో ఉద్యమకారులకు 250 గజాలు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి గద్దె నెక్కి 21 నెలలు అవుతున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రోజు ఈసీఐఎల్ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అక్కడి నుండి నాగారం మున్సిపాలిటీ మీదుగా కీసర (గుట్ట) రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు వందలాది మంది ఉద్యమకారులు పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు మరియు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ఉద్యమకారులకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, యాదిరెడ్డి, సురేష్ రెడ్డి, రవి, నవీన్ చారి, రాము, తిరుపతిరెడ్డి, మరియు వందలాది మంది ఉద్యమకారులు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

## పెద్దలింగాపూర్‌లో అనాధలకు అండగా మాజీ సర్పంచ్



**–బతుకమ్మ దసరా సందర్భంగా 8 మందికి ఆర్థిక సహాయం...**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీ గొడిశెల జితెందర్ గౌడ్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమయ్యారు.బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా ఆదివారం గ్రామంలోని తల్లిదండ్రులను కోల్పోయిన ఎనిమిది మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున మొత్తం 8,వేల రూపాయలు అందజేశారు. ఈ సహాయం అందుకున్నవారిలో కోలపురం పావని,శీలం వివేక్,బాలసాని చరణ్,నర్ర సహాస్ర,శీలం సుమలత,శీలం మహేశ్,వెగ్గళం స్వాతి,వెగ్గళం వెన్నల ఉన్నారు.ఈ సందర్భంగా జితెందర్ గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు దిగులుపడకుండా వారికి అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను.పదవి ఉన్నా లేకపోయినా గత 7 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ఈ ఆర్థిక సహాయం అందిస్తున్నాను.భవిష్యత్తులో కూడా వారికున్న అవసరాలకు నా వంతు సహకారం అందిస్తాను అని తెలిపారు.గ్రామస్థులు జితెందర్ గౌడ్ మానవతా సేవలను హర్షించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ రమణారెడ్డి జన్మదిన వేడుకలు...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 28 (మనవార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ ఎంపీపీ నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి రమణారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు స్వీకరించారు.వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొని రమణారెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అలరించిన అన్నమాచార్య గానామృతం...



**జగిత్యాల సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి** జగిత్యాల దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపు కోదండ రామాలయం సువర్ణదుర్గ అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన అన్నమాచార్య గానామృతం కార్యక్రమం ఆహూతు లను అలరించింది. ప్రముఖ సంగీత శిక్షకులు సిరిపురం రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని “పాడుతా తీయగా” ఫేమ్ శ్రీకృతి బృందం ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో సువర్ణ దుర్గ సేవా సమితి నిర్వాహకులు రామ్ గోపాల్, స్రవంతి, యతీశ్వరి నీలవేణి, కవిత, రజిని తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దానం చేసిన అన్నదాన సేవా సమితి...



**జహీరాబాద్, సెప్టెంబర్ 28 (మన వార్త):** జహీరాబాద్ పట్టణ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు వస్త్ర దానం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆయా వార్డుల పరిసర ప్రాంతాల్లో ఉండే అనాథలకు, పేదలకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అదే విధంగా ప్రతి సంవత్సరం విజయ దశమి సందర్భంగా పేదలకు వస్త్ర దానం చేస్తారు. అందులో భాగంగా మాణిక్ ప్రభు మహల్లా లో ఉండే పేదలకు అన్నదానం తో పాటు, చీరలు, టీ షర్టులు, లుంగీలు దానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు బెజుగం రాజయ్య, విజయ్ కౌలాస్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, బాలచందర్, పాండయ్య, వెంకటేశం, సునీల్, శివరాజ్, సంగప్ప, శ్రీశైలం తగితరులు పాల్గొన్నారు.

# పోపా పద్మశాలి ప్రతిభా పురస్కారం...



**మల్యాల, సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి)** పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ‘పోపా’ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్లో నిర్వహించిన కార్యక్రమంలో మల్యాలకు చెందిన కొండబత్తిని రత్నశ్రీ పద్మశాలి ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి మెమెంటోతో పాటు, ప్రశంసాపత్రాన్ని ఇచ్చి అభినందించారు. ఇంటర్ గురుకులంలో చదివి 986 ఉత్తమ మార్కులు సాధించినందుకు గాను విద్యార్థిని ఎంపిక చేసినట్లు పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినినీ పలువురు అభినందించారు.

# సుజాతనగర్ బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లోపం ప్రజలకు ఇబ్బందులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (మనం వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బతుకమ్మ పండుగను ఘనంగా జరపాలని పిలుపునిచ్చినప్పటికీ, స్థానిక స్థాయిలో ఘాట్ల వద్ద అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శుద్ధి చేసిన తాగునీరు, లైటింగ్ సదుపాయం, తాత్కాలిక టాయిలెట్లు, భద్రతా చర్యలు లేకపోవడం వల్ల పండుగ వాతావరణం కన్నా ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో వెలుతురు లేకపోవడం వల్ల మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రజలు స్థానిక అధికారులను పలుమార్లు కోరినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “పండుగను అధికారికంగా జరపాలని మాత్రమే చెబుతున్నారు కానీ, సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు” అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.బతుకమ్మ ఘాటు వద్ద తక్షణమే తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, శుభ్రత వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భద్రాచలంలో ఆదివాసీల ధర్మయుద్ధం...



**–భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 28, మన వార్త ప్రతినిధి...**

**–జాతి హక్కుల కోసం గళమెత్తిన గిరిజనులు...**

భద్రాచలం పట్టణం ఆదివారం నాడు ఒక చారిత్రక సంఘటనకు వేదికైంది. “లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి” అనే డిమాండ్‌తో ఆదివాసీ జేఏసీ పిలుపునిచ్చిన “చలో భద్రాచలం ధర్మయుద్ధం” కార్యక్రమం ఆదివాసీ శ్రేణుల విపరీత హాజరుతో అంచనాలను మించిపోయింది. ఏజెన్సీ ప్రాంతాల నుండి వేల మంది గిరిజనులు ఒక్కటై నినాదాలతో పట్టణ బ్రిడ్జి నుండి కాలేజీ గ్రౌండ్ వరకు కదం తొక్కగా, ఈ ప్రాంతం గిరిజనుల నినాదాలతో మారుమ్రోగింది. గోదావరి నది బ్రిడ్జి దగ్గర నుండి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు సాగిన భారీ ర్యాలీ గిరిజన ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.




సంప్రదాయ సంగీత వాయిద్యాలతో, నినాదాలతో ఊరిదంతా నిండిపోయిన వాతావరణం, గిరిజన ఉద్యమ చరిత్రలో మరో మైలురాయిగా అయినదాని తెలియజేసారు. మహిళలు, యువకులు, వృద్ధులు మరచిపోలేని ఉత్సాహంతో పాల్గొనడం ఈ ఉద్యమానికి ప్రత్యేక రంగు అద్దింది. నాయకుల గర్జన హక్కుల సాధనపైనే దృష్టి కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో గిరిజన సంఘాల నాయకులు ఉధృత ప్రసంగాలు చేశారు. తమ హక్కులు కాపాడుకోవడమే ధర్మయుద్ధమని, చరిత్ర సాక్షిగా పోరాడతామని ఘోషించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించకపోతే పోరాటం మరింత ఉధృతం చేయక తప్పదని హెచ్చరించారు. వీరు గిరిజనుల విద్య, ఉపాధి, అభివృద్ధి అవకాశాలను రక్షించుకోవడం కోసం ఏకమై కదిలారని స్పష్టం చేశారు. పోలీసు బందోబస్తు భారీ జనసంద్రం దృష్ట్యా ముందస్తుగానే పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రత్యేక సిబ్బంది నియమించడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా భద్రతా వలయంలో కప్పబడ్డట్టైంది. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చరిత్రాత్మక పిలుపుగా నిలిచిన “చలో భద్రాచలం” గిరిజనుల హక్కుల సాధన కోసం సాగుతున్న పోరాటంలో “చలో భద్రాచలం ధర్మయుద్ధం” ఒక కీలక మలుపుగా నిలిచింది. భద్రాచలం భౌగోళిక పరంగా మాత్రమే కాకుండా ఉద్యమ పరంగా కూడా మరోసారి చారిత్రక కేంద్రబిందువుగా నిలిచింది. ఈ పోరాటం భవిష్యత్‌లో గిరిజన సమస్యల పరిష్కారానికి దిక్సూచి అవుతుందని పాల్గొన్న నాయకులు తెలిపారు. పాలకులు దీన్ని సామాజిక న్యాయం కోణంలో కూడా చూడాలి. “ధర్మయుద్ధం”గా గిరిజనులు నిర్వచించిన హక్కులు అడుగుతుంటే మాత్రమే దొరకవు, గళంఎత్తి పోరాడితే తప్ప రాకపోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చుంచు రాంకృష్ణ, పోడెం వీరయ్య, రేగా కాంతారావు, ఆదివాసి నాయకులు మరియు వేలాది ఆదివాసిలు పాల్గొన్నారు.

## జాలిగామలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అమ్మ కరుణ కటాక్షాలు గ్రామస్తులపై ఉండాలని కోరుకుంటూ, దైవ నామస్మరణలతోనే మానవ జీవితానికి మూర్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం



**భద్రాచలం రూరల్, సెప్టెంబర్ 28, మన వార్త ప్రతినిధి ( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం)** భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఆరవ రోజు శ్రీ లక్ష్మీ అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు కృపచేసనినారు. అమ్మవారిని శక్తిదా విజయప్రదా... శక్తిని ఇచ్చే అమ్మవారు విజయంను ప్రసాదిస్తారు అని పురాణాలు కీర్తిస్తున్నాయి పండితులు చెపుతున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు ఇట్టి కుంకుమార్చనలో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ ఆలయ అర్చకులు శ్రీకోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు...రేపటి రోజున శ్రీ ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారు...

## బాలిక ప్రాణం ఖరీదు 2లక్షలు...



**-వైద్యుల నిర్లక్ష్యంతో బాలిక మృతి...**
**-సకాలంలో వైద్యం అందించకపోవడంతో బాలిక మృతి...**
**-తల్లిదండ్రుల ఆరోపణ..**

**పెబ్బేరు. సెప్టెంబర్28 (మన వార్త ప్రతినిధి)** వైద్యుల నిర్లక్ష్యంతోనే ఓ బాలిక మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు,తెలిపిన వివరాల ప్రకారం%ొ%వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శిరీష,రాముడు దంపతుల కూతురు రమ్య(05) ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పితో బాధపడుతుండగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చిన్నారిని చికిత్స నిమిత్తం పెబ్బేరు పట్టణంలోని జనని హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. హాస్పిటల్‌కు తీసుకొచ్చి తమ కూతురుని కాపాడాలని ఆస్పత్రి వైద్యులను వేడుకున్నారు. దీంతో ఆసుపత్రి వైద్యులు కడుపునొప్పి తగ్గడానికి నాలుగు ఇంజక్షన్లు ఇచ్చారు. తర్వాత బాలికకు కడుపు నొప్పి తీవ్రతరం కావడంతో లోపల పేగు మడత పడిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు. అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి




తీసుకెళ్లగా మార్గమధ్యంలోనే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పెబ్బేరు ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకపోవడంతో పరిస్థితి విషమించి రమ్య మృతి చెందిందని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న రమ్య బంధువులు ఆస్పత్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పలువురు రాజకీయ నాయకుల మధ్య బాలిక కుటుంబానికి రూ. 2 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చినట్టు సమాచారం. ఇట్టి విషయంపై పెబ్బేరు ఎస్ఐని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## ఆటో యూనియన్ కి మద్దతుగా మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 28 (వాన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లిలోఎచ్ సి యూ డిపో ఎదురగా ఉన్న ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ లోని ఆటోలన్నిటికీ దసరా పండుగ పోస్టర్ ను మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా అతికించి దసరా పండగ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఆటో కార్మికులకు పథకాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆటో కార్మికులను మోసం చేస్తుంది, కావున ఆటో కార్మికులందరికీ న్యాయం చేయడానికి, వారి యొక్క కష్టసుఖాలను బిఆర్ఎస్ నాయకత్వం ముందుండి చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శంకర్, కొండకల్ శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, సురేష్ యాదవ్, సతి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వద్దే శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, రాజు, వెంకట్ యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ఆటో యూనియన్ కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు ఎవరికి పట్టవా...

**-రాత్రులు వాహనదారుల అవస్థలు వర్ణానతీతం...**

**బూర్గంపాడు,మనవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పోలవరం గ్రామ వద్ద నేషనల్ హైవేపై అత్యంత ప్రమాదకర గుంతలు ఏర్పడటంతో వాహనదారుల అవస్థలు వర్ణానతీతం. గత రాత్రి నాలుగు చక్రాల వాహనాలు అనగా కార్లు గుంతలను దాటలేక వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. భారీవర్షం కారణంగా గుంతల్లో నీళ్లు నిల్వ ఉండటంతో గోతుల్లోకి వాహనాలు వెళ్లడంతో లక్షలు పెట్టి కొన్న వాహనాలు రిపేర్లకు వచ్చి నష్టపోతున్నట్టు వాహనదారులు తెలుపుతున్నారు. అంతేకాకుండా రాత్రులు వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాపోతున్నారు. వాహనదారులు ఇంతలా అవస్థ పడుతున్న చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు. గుంతలపై నిర్లక్ష్యం చేస్తే ప్రమాదాలను పెంచి పోషించినట్టే కావున అధికారులు సకాలంలో స్పందించి ప్రమాదాలను అరికట్టాలని ఈ సందర్భంగా వాహనదారులు కోరుతు రోడ్ టాక్స్ లు కడుతున్న మాకు ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు ఎందుకు చేయట్లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మా ప్రాణాలు ఎవరికి పట్టవా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులెన్స్ కూడా దారి ఇవ్వలేని దుస్థితిలో రోడ్లు ఉండటం సిగ్గుచేటు అంటున్నారు. ప్రజాధనం ఎటు పోతుంది,ప్రజా పాలనలో రోడ్లకు మరమ్మత్తులకు చోటు లేదా అని వాహనదారులు ప్రభుత్వంపై గట్టిగా విమర్శలు గుప్పిస్తున్నారు.



## ఆంధ్రప్రదేశ్ శాశనసభ సభ్యులు బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలపై టిడిపి నాయకుల ఫిర్యాదు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 28, మన వార్త ప్రతినిధి.** హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణపై రెడ్డిపాలెంకు చెందిన బిజ్జం వెంకటేశ్వర రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై భద్రాచల పట్టణ టెలుగుదేశం పార్టీ నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లిన నాయకులు, బాలకృష్ణ గారి కుటుంబ సభ్యులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ఆయనపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బాధ్యుడిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు అభినేని శ్రీనివాసరావు, నూతలపాటి దాసయ్య, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి : మాజీ సర్పంచ్ బబ్బూరి రాములు గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మాజీ సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, ఇప్పల గూడెం బి ఆర్ ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డితో కలిసి అంగడి కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బబ్బూరి రాములు గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామ స్థాయిలో అభివృద్ధి నిలిచిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు తగిన హక్కులు, స్థానిక సమస్యల పరిష్కారం లభించాలంటే ఎన్నికలు తప్పనిసరిగా జరగాలని అన్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, దీనివల్ల సామాజిక న్యాయం మరింత బలపడుతుందని రాములు గౌడ్ అభిప్రాయపడ్డారు. కోర్టులో కేసులు అనుకుంటూ జాప్యం చేయడం వల్ల అభివృద్ధికి పల్లెలు దూరమవుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఫైనాన్స్ కమిషన్ డబ్బులు కూడా రాకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిలు కట్టలేని పరిస్థితుల్లో గ్రామపంచాయతీలో ఉన్నాయని దేశానికి పట్టుకొమ్మల్లో ఉన్న గ్రామపంచాయతీలను వెన్ను విరవడం మంచి పద్ధతి కాదన్నారు

## గామ స్వరాజ్య సమస్థ అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ గారు నూతన కమిషనర్ సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు...



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 29:** గ్రామ స్వరాజ్య సమస్థ అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ నూతన కమిషనర్ శ్రీ సజ్జనార్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సందర్భంగా సమస్థ చేపడుతున్న పథకాల గురించి వివరించడంతో పాటు భవిష్యత్తులో అమలు చేయబోయే కార్యక్రమాలపై చర్చ జరిగింది. ప్రజల శ్రేయస్సు కోసం సమస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ భేటీ గ్రామ స్వరాజ్య సమస్థకు ఒక గర్వకారణ క్షణంగా నిలిచింది. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ దీకొండ దుశ్యంత్ కుమార్, ఆఫీస్ ఇన్‌చార్జ్ రవికుమార్ రెగల్ల, ఫీల్డ్ కోఆర్డినేటర్లు బట్టు బాబురావు, పెండకట్ల హరికృష్ణ, సీనియర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ తోలం లక్ష్మీనారాయణ, అకౌంటెంట్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. సమస్థకు లభించిన ఈ ప్రేరణతో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామని బృందం తెలిపింది.


## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం...



**-బీసీ సేన షాబాద్ మండల అధ్యక్షులు దయాకర చారి...**

**షాబాద్ సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి)** బీసీలు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాజ్యాధికారానికి దూరంగా ఉండడానికి కారణం బీసీలలో చైతన్యం లేకపోవడం ఒక కారణం అయితే అగ్రవర్ణాల ఆధిపత్యం మరో కారణం, ఈ ఆధిపత్యం వల్లనే బీసీలు అనగా తొక్కపడుతున్నారు,రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్ అమలు తీరు పారదర్శకంగా ఉండకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు బీసీలు ఎదుర్కోవాల్సి వస్తుందని, బీసీలు రాజకీయంగా ఆర్థికంగా విద్యా, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయవలసిందేనని అన్నారు అప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల చూపించే సవితి తల్లి ప్రేమను బీసీలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరగాలన్నారు,లేని పక్షంలో బీసీ సేన ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## డి.ఎస్.పి.గా ఉద్యోగం సాధించిన అక్షయ్ కుమార్ రెడ్డి...



**గంభీరావుపేట సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి..** మన గంబీరావుపేట మండల యువకుడు అక్షయ్ కుమార్ రెడ్డి. గంభీరావుపేట మండలం కొత్తపల్లి వాస్తవ్యులు వంగ జనార్ధన్ రెడ్డి రేణుక కుమారుడు అక్షయ్ కుమార్ రెడ్డి గ్రూప్ 1 లో 228ర్యాంక్ సాధించి నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డి.ఎస్.పి.ఉద్యోగ నియామక పత్రం అందుకున్నారు. తండ్రి గత 7 సంవత్సరాల క్రితం గుండె పోటు తో మరణించగా తల్లి రేణుక ఇచ్చిన ప్రోత్సాహం తో సి ఎ.మరియు ఎం ఏఆర్థిక శాస్త్రం లో పట్టా పొంది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్ 1 నోటిఫికేషన్ కు సన్నద్ధమై 263 ర్యాంక్ సాధించి . డి.ఎస్.పిగా నియామకమాయ్యారు. పట్టుదలతో ప్రణాళిక బద్దంగా శ్రమిస్తే ఎన్ని అడ్డంకులు ఉన్నా లక్ష్యం సాధించవచ్చని నిరూపించిన అక్షయ్ కుమార్ రెడ్డి ని పలువురు అభినందించారు.

## భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోవాలి...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 28 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు. 2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ,హిందూ సమ్మేళనాలు,యువకుల సమ్మేళనాలు,ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు,కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,తిరుమలలో ఏడుకొండలను,రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించాం అన్నారు. వరదలు తుఫాను సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్ చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారు అని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు. పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం,పౌర విధులు నిర్వర్తించడం,స్వదేశీ వస్తువులను వినియోగించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం,కుటుంబ విలువలను కాపాడుకోవడం,పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి సిహెచ్ సంతోష్ రెడ్డి, ఖండ కార్య వాహ్ తాటిపల్లి మహేష్,ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సంపర్క్ ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, భూమల్ల అనిల్ కుమార్,దేశెట్టి శ్రీనివాస్,గుంటి మహేష్ ముత్తక్క,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ...



**చేవెళ్ల: సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి.** చేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో బ్రహ్మర్షి పితామహ పత్రిజి ఆశీస్సులతో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అహింసా మెగా శాకాహారం ర్యాలీలో పాల్గొన్ చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా శాకాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ శాకాహారం అనేది ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు, ప్రకృతికి మిత్రం. శాకాహారం పాటించడం ద్వారా శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, సమాజానికి సమానత్వం కలుగుతుంది పచ్చి ఆహారం ప్రకృతిని కాపాడుతుంది, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందిస్తుంది. మనందరం శాకాహారం అలవాటు చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దాం. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆ సంస్థ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి బోనాల సమర్పణ...




**కొండగట్టు ,సెప్టెంబర్ 28 (మనవార్త ప్రతినిధి )**
కొండగట్టులో దుర్గామాతకు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి డప్పు చప్పుల మధ్య సాంప్రదాయ వాయిద్యాల మధ్య మహిళలు శోభాయాత్రగా బోనాలను తీసుకువచ్చారు. మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో అమ్మవారి బోనాలను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో గ్రామస్తులు, పలు పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

## దిశ ఉమెన్ ఫౌండేషన్ కొత్తగూడెం జిల్లా ఇన్‌ఛార్జ్‌గా మాధవీలత



**-వాసర్ల నాగమణి ఆధ్వర్యంలో కొత్త కమిటీల నియామకం, బతుకమ్మ సంబరాలు...**

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** దిశ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆఫీస్‌లో సమావేశం జరిగింది. ఫౌండర్ అండ్ చైర్మన్ వాసర్ల నాగమణి మేడం గారి ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాలు, టౌన్ ఇన్‌ఛార్జిలను నియమించడం జరిగింది. అలాగే ఖమ్మం జిల్లా కమిటీలు, టౌన్ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలు రెంటపల్లి మాధవీలత స్వీకరించారు. పదవి స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, "మన ఫౌండర్ అండ్ చైర్మన్ నాగమణి మేడం చేతుల మీదుగా పదవి స్వీకరించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. దిశా ఉమెన్ పేరుతో సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు మేడం గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. అలాగే ఖమ్మం జిల్లా, భద్రాచలం, మణుగూరు, అశ్వాపురం మొదలైన ప్రాంతాల్లో కొత్తగా పదవులు చేపట్టిన ప్రతినిధులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ సంబరాలు కూడా ఘనంగా నిర్వహించబడ్డాయి.



## కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు...






**-మహా అన్న ప్రసాద దాతలకు ఘన సన్మానం...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 28(మనవార్త)**
జమ్మికుంట పట్టణంలోని 29వ వార్డులో కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవరాత్రులలో భాగంగా మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో మహా అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి సహకరించిన దాతలు కీర్తిశేషులు బుర్ర కనుకయ్య గౌడ్ లక్ష్మీ కుటుంబ సభ్యులు, ఆరెల్లి రాజేశం గౌడ్ మల్లీశ్వరి కుటుంబ సభ్యులను కౌండిన్య యూత్ వారి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవిగా వాసవి మాత...



**పెబ్బేరు. సెప్టెంబర్28 (మన వార్త ప్రతినిధి)**
దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఏడో రోజు ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. మహిళలు, చిన్నారులు చిన్నమ్మవారి వద్ద కుంకుమార్చన, తదితర పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.

## భద్రాచలంలో ఆదివాసీల ధర్మయుద్ధం నకు దుమ్ముగూడెం ఆదివాసీలు...



**భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, సెప్టెంబర్ 28, మన వార్త ప్రతినిధి.**
భద్రాచలం పట్టణం ఆదివారం నాడు ఒక చారిత్రక సంఘటనకు వేదికైంది. "లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి" అనే డిమాండ్‌తో ఆదివాసీ జేఏసీ పిలుపునిచ్చిన " చలో భద్రాచలం ధర్మయుద్ధం" కార్యక్రమము కోసం దుమ్ముగూడెం మండలం, కాటాయిగూడెం నకు చెందిన రెండు వందల మంది గిరిజనులు ఒక్కటై నినాదాలతో భద్రాచలం చేరుకొని కాలేజీ గ్రౌండ్ నందు కదం తొక్కగా, ఈ ప్రాంతం గిరిజనుల నినాదాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో చుంచు రాంకృష్ణ, పోడెం వీరయ్య, రేగా కాంతారావు, ఆదివాసి నాయకులు మరియు వేలాది ఆదివాసిలు పాల్గొన్నారు.

## హాస్య లోకానికి వేణుమాధవ్ మృతి తీరని లోటు




**కోదాడ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి)**
కోదాడలోని "తెర" సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వులరేడు, సినీ హాస్యనటులు, నంది అవార్డు గ్రహీత వేణుమాధవ్ జయంతి వేడుకలను "తెర" కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. "తెర" సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...తన చేష్టల ద్వారా, హావభావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ రంజింపజేశారు. రంగస్థలంపై, అలాగే సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తన మిమిక్రీ కళ చేత రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి కళాప్రియుల చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా సింహాద్రి, లక్ష్మి, దిల్, చత్రపతి, తొలిప్రేమ, లాహిరి లాహిరి లాహిరిలో, సింహ లాంటి సినిమాలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ నటన ద్వారా సజీవంగా ఎప్పటికీ ఉంటారు. "తెర" సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య మాట్లాడుతూ... వేణుమాధవ్ కోదాడలో అందరివాడుగా కలిసి ఉండే వారని, సినిమా రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కోదాడని మరచిపోలేదని, రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు కోదాడలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి అందించామని, కార్గిల్ అమరుల కోసం నిధి సేకరించారని, కోదాడలో పచ్చదనం, పరిశుభ్రత, హరితహారం లాంటి సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యపరిచారని, ఎంత అలసిపోయినప్పటికీ వేణుమాధవ్ హాస్య సన్నివేశాలు చూస్తే ఊరట కలుగుతుందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పాలూరి సత్యనారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లపాటి వీరారెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షేక్ యాకూబ్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, బుడిగం నరేష్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరూప్, మచ్చ ఉపేందర్,కందిబండ ఉపేందర్ రావు, ప్రభాకర్ రావు,సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**కోదాడ సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి)**
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ మంగళ గౌరీ దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు,ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..........

## భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా కె.నవతన్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం హెూటల్ సూర్యా ప్యాలస్ నందు జరిగిన మాల మహానాడు సమావేశంలో జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మాల మహానాడు నూతన అధ్యక్షుడిగా కే . నవతన్ కుమార్ ను నియమిస్తున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు మనుగడకు నవతన్ దోహత పడుతూ మాల జాతి మనుగడను కాపాడాలని జిల్లాలో ఉన్నటువంటి మాలల పలు సమస్యలపై ఆరా తీస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఉద్యమకారుడుగా అనుభవం కలిగిన కె నవత ఈ పదవికి పూర్తి అర్హుడనీ వారు అన్నారు. మాలలను ఐక్యతగా బలపరుచుతూ మాల మనుగడకు కృషి చేయాలని ఈ సందర్భంగా జి చెన్నయ్య తెలియజేశారు. అనంతరం నవతన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ పదవిని మాలల కోసం అనునిత్యం కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జి చిన్నయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, జై భాస్కర్ బూర్గుల విజయభాస్కర్ విద్యుత్ సోదా జాతీయ అధ్యక్షులు ,మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య డాక్టర్ మధ్యల శివకుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పరి నవతన్, జర్నలిస్ట్ చింతల చిరంజీవి, రాష్ట్ర మహిళా నాయకురాలు బడికల పుష్పలత, జిల్లా నాయకురాళ్లు బి.స్వర్ణలత, కే.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం ఐ.డి.ఓ.సి. కలెక్టరేట్ నందు ఘనంగా అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనిన కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అంతర్జాతీయ సంకేత భాష పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలో బధిరులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా, ఉద్యోగాలలో బధిరులకు న్యాయం జరిగేలాగా చూస్తామని , అర్హులైన అందరికీ సహాయ ఉపకరణాలు అందిస్తామని, వారి సమస్యలు ఏమున్నా గాని తెలియజేసినట్లయితే జిల్లా కలెక్టర్ వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కు సమస్యలను వివరించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బదిరుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి మాట్లాడుతూ బదిరులు ఎక్కడికి వెళ్లినా సంకేత భాష విషయంలో తమ సమస్యను పక్క వారికి చెప్పుకోలేక బాధలు పడుతున్నారని, అధికారులు అందరికీ సైగల భాష పై అవగాహన కల్పించాలని, రవాణా శాఖ ద్వారా బధిరులకు డ్రైవింగ్ విషయంలో లైసెన్స్ మంజూరు చేపించాలని, వికలాంగుల నియామకాలు రిజర్వేషన్లను భర్తీ చేయాలని, బధిరులకు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, మహిళలకు కుట్టుమిషన్,కంప్యూటర్ శిక్షణలు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బధిరుల సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కిషన్, ఖమ్మం జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు వీరస్వామి, సెక్రటరీ మహేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బదిరుల సంఘం సెక్రటరీ ఇంతియాజ్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసన్న ప్రియ , అనువాదకురాలు అంకిత,కార్యాలయ సిబ్బంది నరేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రేబిస్ దినోత్సవం సెప్టెంబర్ 28




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం ప్రపంచ రేబిస్ దినోత్సవ సందర్భంగా ప్రాంతీయ పశువైద్యశాల కొత్తగూడెం నందు నిర్వహించబడిన రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో సుమారుగా 58పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 25 పెంపుడు జంతువులకు ఉచితంగా నటన నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, డాక్టర్ జి ఆనంద్ రావు ప్రాథమిక పశువైద్యశాల రామవరం, డాక్టర్ కాత్యాయని ప్రాథమిక పశువైద్యశాల సుజాతనగర్, డాక్టర్ రాజేష్ ప్రాథమిక పశు వైద్యశాల అన్నపురెడ్డిపల్లి, ఇబ్రహీం లైవ్ స్టాక్ సూపర్వైజర్, హరదీప్ జూనియర్అసిస్టెంట్ ఇతర పరిశోధ సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన గినియార్ పల్లి మాజి సర్పంచ్




**జహీరాబాద్, సెప్టెంబర్ 28 (మన వార్త):** జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఝరాసంగం మండల గినియార్పల్లి గ్రామ మాజి సర్పంచ్ నరసింహా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఇంత వరకు బిజెపి లో ఉన్న ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కె మాణిక్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు నరసింహ రెడ్డి కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండ ప్ప, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, నాయకులు నరసింహ గౌడ్, బొగ్గుల సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మకు పండ్లతో చీర'



**మల్యాల, సెప్టెంబర్ 28(మన వార్త ప్రతినిధి)** మల్యాల కేంద్రం కొత్తపేటలోని నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని ఆదివారం వివిధ రకాల పండ్లతో అందంగా అలంకరించారు. ఉదయం నిత్యపూజ, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు కాళరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, సాయంత్రం మహిళలంతా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారికి సామూహికంగా బోనాలను సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు ఓడ్నాల నారాయణ, జనగాం వెంకటేశం, బేతి రవి, కటకం మహేష్ తెలిపారు.

## వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తొగరి కరుణాకర్



**– కల్తీ వస్తువులపై పోరాటం చేస్తాం...**
**– ప్రజలకు నాణ్యమైన సరుకులనే అందజేయాలి...**
**– రాష్ట్ర స్థాయి, జిల్లా కమిటీలు త్వరలో నియామకం చేస్తాం...**

**వేములవాడ , సెప్టెంబర్ 28,( మనవార్త ప్రతినిధి)** వ్యాపారస్తులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులే అమ్మాలని, కల్తీ సరుకులు అమ్మి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఊరుకునేది లేదని వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున వేములవాడ కేంద్రంగా అడహాక్ కమిటీ సభ్యులు కలిసి తొగరి కరుణాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లు, బట్టల దుకాణాలు, వాహనాల షో రూమ్ లు, ఇతరత్రా వ్యాపారాలు చేసేవారు ఆఫర్ల పేరుతో ప్రజలకు కల్తీ వస్తువులు అమ్ముతున్నారని, డిస్కౌంట్లు ఇస్తున్నామని ప్రజలను దోచుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్ లపై, బట్టల దుకాణాలపై వినియోగదారుల ఫోరంలో కేసులు వేయడం జరుగుతుందనీ తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జిల్లా కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో కమిటీల నియామకాలు చేస్తామని పేర్కొన్నారు. కొందరు వ్యాపారులు ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, కొద్దిరోజుల్లోనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సయ్యద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ సలీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలుగా కనికరపు శ్రీనివాస్, పంపరి నాగరాజు, కోశాధికారిగా నందగిరి చంద్రశేఖర్, న్యాయ సలహాదారులుగా మారుపాక నాగార్జున, ముత్యం రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామతీర్థం కృష్ణవేణి, చింత పూర్ణిమ దేవి, గుడిసె ప్రవీణ్, లను అధ్యక్షులు కరుణాకర్ నియమించారు. సామజిక కార్యకర్తలు, సమాజసేవ చేయాలనుకునే, యువతి యువకులు మా వినియోగదారుల సంక్షేమ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన ఏనుగు మనోహర్ రెడ్డి...



**వేములవాడ సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ కోర్టు అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిసె సదానందం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సన్మానించడం జరిగింది, వీరి వెంట మాజీ సర్పంచ్ మ్యకల శ్రీనివాస్, గుడిసె అనిల్, అయిత వెంకన్న, సంతోష్ రెడ్డి,వనపర్తి పర్శరాములు,జనార్ధన్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజి రెడ్డి, వికృర్తి సాయి, కొమురయ్య,రామచంద్రం, మహేందర్,మనోజ్,జగదీష్, వెంకటేష్,స్వామిరెడ్డి,బండి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలపై గర్జించిన కవి గుర్రం జాషువా...




**వేములవాడ సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా యొక్క 130వ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ... జాషువా ఆయన లేవనెత్తిన కుల మత భేదాలు, సామాజిక అసమానతల జాడ్యం పోలేదు. చాప కింద నీరులా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గుర్రం జాషువా కవిత మార్గం ఆలోచింపచేస్తుంది. "చెప్పులు కుట్టు వాని సేవకు భరతవాని అప్పు పడ్డది సుమీ" అనే వాక్యమే దీనికి నిదర్శనం. వేల సంవత్సరాలుగా ఏమి ఆశించకుండా చెప్పులు కుట్టే మాదిగలకు అగ్రకుల సమాజం అప్పు పడ్డది అన్నాడు. ఇలా సమస్త సబ్బండ శ్రామిక శూద్ర కులాలకు ఈ దేశం అప్పు పడ్డదని గొప్ప ఆర్థిక సూత్రాన్ని చెప్పాడు. జాషువా విశ్వ నరుడుగా సమాజంలో ఉన్న అసమానతలపై పోరును నేటికీ కొనసాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ యూనియన్ జిల్లా బాధ్యులు మల్యాల రామస్వామి, కేసుగాని దేవయ్య, కమలాకర్, అంజన్ బాబు, రంజిత్, సురేష్, రాజయ్య, శేఖర్, విజయ్ మరియు జింక శ్రీధర్, శ్రీనివాస్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ప్రభుత్వ విప్ కుమారుడి వినూత్న సేవా కార్యక్రమం శాలువలను గౌన్లుగా మలిచి నిరుపేద చిన్నారులకు పంపిణీ



**వేములవాడ సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. వివిధ సందర్భాల్లో ఆది శ్రీనివాస్‌కు వచ్చిన శాలువలను 'Honor to Humanity' పేరుతో చిన్నారుల కోసం గౌన్లుగా కుట్టించి పంపిణీ చేయడం జరిగింది. వేములవాడ పట్టణంలోని పలు కాలనీలలో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్ పాల్గొని గౌన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వచ్చిన శాలువలను గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. మా కుమారుడు ఆది కార్తీక్ ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టామని, వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్‌ను అభినందిస్తున్నామని అన్నారు. గౌరవార్థం వచ్చిన శాలువలను సేవాభావంతో గౌన్లుగా మలిచి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వీటిని తయారు చేసే ప్రక్రియలో పలువురికి ఉపాధి లభిస్తోందని, శాలువలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ కు గడువు లేదులి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు



**–సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్.....**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** వాహనాల నంబరు ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందవద్దని సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్పీ)లు బిగించేందుకు ఎలాంటి గడువు విధించలేదని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీలోగా హెచ్ఎస్ఆర్ పీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని లేకుంటే రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జరిమానాలు విధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. వాహనాలకు నంబరు ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని డీటీఓ సూచించారు.

## నేడు(సోమవారం) ప్రజావాణి రద్దు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** జిల్లాలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందనే వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రజావాణికి రావద్దని సూచించారు.

## శ్రీ గణేష్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**వేములవాడ సెప్టెంబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ గణేష్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యన్న సత్రం లోని వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు పూలు గాజులు సమర్పించడం జరిగింది. శ్రీ గణేష్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు తనుగుల కిషన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య పట్టణ ప్రజల అందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి బాశెట్టి శ్రీనివాస్, కోశాధికారి చేపూరి గణేష్, గౌరవ అధ్యక్షులు చీకోటి శ్రీనివాస్, బాసెట్టి రవీందర్, కట్కూరి శ్రీనివాస్, జనార్ధన్, సలహాదారులు చీకోటి అశోక్, చీకోటి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆమెటి శీను, బచ్చు వెంకటేశం, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, కాచం శ్రీనివాస్, తాటిపల్లి కాశీనాథం, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**గజ్వేల్ సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శివాలయం కాలనీలో గత వారం రోజులుగా కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల సౌజన్యంతో కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు అలాగే అందరికీ జ్యూట్ బ్యాగులు అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపి, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ పాటుపడుతుందని, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని, గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానం మహా దానం : నంగునూరి సత్యనారాయణ




**గజ్వేల్ సెప్టెంబర్ 28 మన వార్త ప్రతినిధి**
నేత్రదానం మహాదానమని గజ్వేల్ మాజీ ఉ పసర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు మంగళవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో 17 వ వార్డుకు చెందిన ఆర్యవైశ్య మహిళ కల్లూరి చంద్రకళ w/o నారాయణ మరణం చెందగా విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతురాలి వారి కుటుంబ సభ్యుల సమ్మతితో గజ్వేల్ ఐ హాస్పిటల్ వారు నేత్రాలను సేకరించారు ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణహొహొమాట్లాడుతూ నేత్రదానం మహాదానం అని ఒకరి నేత్రాలను తీసుకొని డాక్టర్లు మరో నలుగురికి కంటిచూపు వచ్చే విధంగా చేస్తారని, నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య, మహేందర్ , కాశీనాథ్, నర్సింలు,ఆర్యవైశ్య నాయకులు, కల్లూరు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుల మాటలు అర్థరహితం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
అర్థం చేసుకోకపోవడం మనేసి అపార్థం చేసుకుని, చదువు రానివారిలా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించారని బిజెపి పట్టణ అధ్యక్షుడు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఉన్నది నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికే, ప్రజా సమస్యలు గుర్తించి పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తెలపడానికే ప్రతిపక్ష పార్టీలు ఉన్నది అని అన్నారు.శనివారం కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి రవిందర్ పత్రిక ప్రకటనలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు నిధులు నేనే తెచ్చా అని చెప్పుకుంటూ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారని అర్థరహితం వ్యాఖ్యలు చేశారని అన్నారు. వాట్సాప్ గ్రూపులో మేము బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని, వాటికి స్పందన లేకపోతే మున్సిపల్ ఆఫీస్ ముట్టడి, నిరసన ర్యాలీలు నిర్వహించామని, వాటికి మున్సిపల్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారని, మేము చేసిన పోరాటానికి ఫలితం దక్కింది, నిధులు మంజూరు ద్వారా మున్సిపల్ కమిషనర్ కు, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్ చేస్తే దానిని పూర్తిగా చదవకుండా, అర్థం చేసుకోకుండా,అపార్థం చేసుకొన్నారని రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.చదువు రాకపోతే చదువున్నవారితో చదివించుకుని స్పందించాలని అన్నారు. ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, మీ తాటాకు చప్పుళ్ళకు భయపడే వారు లేరని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్,రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్,బచ్చు శివన్న, అప్పాల రవిందర్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి క్షిరాభిషేకం...



**జమ్మికుంట,సెప్టెంబర్28( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు రఫీ మాట్లాడుతూ 75 ఏళ్ళలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారినా ఎవరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని, మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులకు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. మైనార్టీ ముస్లింలలో నూర్ భాషా దూదేకుల కులంలో అభివృద్ధికి నోచుకోక బేకరీలలో, సైకిల్ షాపులలో, పరుపులు కుట్టు కుంటూ, బ్యాండ్ మేళం వాయించు కుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి తమ కుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు కృషిచేసిన ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. భవిష్యత్తులో కూడా నూర్ భాషా దూదేకుల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలు ఎలక్ట్రికల్ స్కూటీలు వితంతువులకు ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాన్ని కల్పిస్తూ బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కభారస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ బాషా దూదేకుల కుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అగ్గర్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గఫూర్, అక్బర్,అబ్బాస్,అలి, అబ్దుల్ గని, సర్దర్,కలిల్, హకీమ్ పాషా,మాంసబ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి...

**–మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆడపడుచులు బతుకమ్మ ఆటలు ఆడేందుకు బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ దీపాలు, ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ మహిళల సాంప్రదాయ పండుగైన బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ శాఖ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ ఆటలు మహిళలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# భక్తుల దర్శన సౌకర్యార్థం భీమేశ్వరాలయం లో చేస్తున్న అభివృద్ధి పనుల పరిశీలించిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 27, (మన వార్త ప్రతినిధి)**
వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ సమయం లో భక్తులకు స్వామి వారి దర్శన సౌభాగ్యం భీమేశ్వరాలయంలో అందించాలనే ఉద్దేశం తో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర ఆలయం, వీఐపీ రోడ్, పార్కింగ్ స్థలాలు మరియు ఇతర ప్రాంతాలను సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.శ్రీ ఆది శ్రీనివాస్ గారు శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలు, షెడ్లు, శంకరమఠంలో నిర్మిస్తున్న అభిషేకం మరియు కళ్యాణ మండపాలు, క్యూలైన్లు, కౌంటర్లు మరియు ఇతర సౌకర్యాల గురించి అధికారులతో కూలంకషంగా చర్చించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వేద పాఠశాల ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేస్తున్న వసతులపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, కార్యనిర్వాహక ఇంజనీర్ రాజేష్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు రఘునందన్, మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్ మరియు తదితర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయంలో చేపట్టిన పనులు మరింత వేగవంతం కానున్నాయని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు తెలిపారు.

# నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు ప్రణవ్...



**– పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ...**
**– మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# నేడు నియోజకవర్గంలో పర్యటించనున్న ప్రణవ్...



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**
హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్న కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నేడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు.పర్యటనలో భాగంగా సాయంత్రం 05 గంటలకు కమలాపూర్ మండలం.6గంటలకు ఇల్లందకుంట మండలం.రాత్రి 7:00 గంటలకు జమ్మికుంట పట్టణం. 7:30 గంటలకు వీణవంక మండలం.8 గంటలకు హుజురాబాద్ పట్టణంలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా కొత్త రాజు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 28( మన వార్త ప్రతినిధి):**రైతు బిడ్డ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యాడు.అనుకున్నది సాధించాలంటే కళలు కనటంకాద, కృషి,పట్టుదల మనోధైర్యం తో లక్ష్యాన్ని దరి చేర్చుకోవచ్చని నిరూపించాడు. హుజూరాబాద్ నియోజకవర్గ%శీ% ఇళ్ళందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన కొత్త మొగిలి వనమాల దంపతులు కుమారుడు కొత్త రాజు చిన్నతనము నుండి చదువులో ముందుండేవాడు.పట్టుదలతో చదివి అగ్నిమాపక కేంద్రంలో కొలువు సాధించాడు. జమ్మికుంట అగ్నిమాపక కేంద్రానికి బదిలీపై వచ్చాడు.అటు విధులు నిర్వర్తిస్తునే గ్రూప్ 2 కు సన్నద్ధమయ్యాడు.ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో ప్రోహిబీషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యాడు.రైతు బిడ్డ మట్టిలో మాణిక్యం లా మెరిశాడని, గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు,స్నేహితులు,తోటి సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.నా లక్ష్యం ఇక్కడితో ఆగదు, గ్రూప్-1 విజయమే నా కల” అని స్పష్టం చేశాడు. తన పట్టుదలతో సాధించిన ఈ ఘనవిజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. కష్టానికి ఫలితం ఆలస్యమైనా తప్పక లభిస్తుందని రుజువు చేశాడు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏ కలయినా నిజమవుతుందని కొత్త రాజు చెబుతున్నాడు. ఈ విజయం అతని జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమని గ్రామస్థులు అభినందిస్తున్నారు.సామాన్య వనరులతోనే కష్టపడి చదివి పెద్ద లక్ష్యం సాధించవచ్చని కొత్త రాజు నిరూపించాడు. తన విజయాన్ని కేవలం వ్యక్తిగతంగా కాకుండా సమాజానికీ ప్రేరణగా మార్చుకున్నాడు. తనను నమ్మిన గురువులు, సహచరులు, స్నేహితులకు ఈ సందర్భంలో కృతజ్ఞతలు తెలిపాడు.సాధనకు స్ఫూర్తి, శ్రమకు ప్రతిఫలం, కలలకు నెరవేర్పు ఈ విజయ గాథ. తన విజయవార్తతో కనగర్తి గ్రామం గర్వకారణంగా మారింది. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చిన కొత్త రాజు సమాజానికి కూడా వెలుగునిచ్చే నాయకత్వాన్ని చూపిస్తాడని ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రతిభ, పట్టుదల, కృషి కలిస్తే సాధించలేనిది లేదని రుజువు చేశాడు.వెలసిన ఈ విజయం ప్రతి విద్యార్థికి మార్గదర్శనం “కలలు కనండి. కష్టపడండి గెలుపు మీదే!” అనిచాటి చెబుతోంది.

# జీఎస్టీ సంస్కరణలతో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం...





ఇటీవలి జీఎస్టీ రేటు కోతలు వచ్చే ఏడాది ద్రవ్యోల్బణాన్ని తగ్గించడంలో సహాయపడతాయని, దేశ వృద్ధి అవకాశాలకు మరింత సానుకూల అవకాశాలు ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తన నెలవారీ నివేదికలో పేర్కొంది.అయితే, అప్రమత్తంగా ఉండవలసిందే. అంతర్జాతీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు, రిస్కులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. ప్రస్తుతానికి ఎదురవుతున్న రిస్కులను ఎదుర్కోగల స్థాయిలోనే ఉన్నాయని నివేదిక అభిప్రాయపడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్ అనిశ్చితులు కొనసాగితే, ఎగుమతి రంగాలపై ప్రభావం ఉంటుంది. దేశీయ ఉపాధి, ఆదాయం, వినియోగానికి ఈ పరిణామాలు ప్రభావితం చూపుతాయి. ఇదే సమయంలో కొత్తగా హెచ్1బీ వీసా రుసుమును పెంచాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయం వాణిజ్య అనిశ్చితుల ప్రమాదాలను సూచిస్తుంది. హెచ్1బీ వీసాల ఫీజు పెంపు ఇప్పటివరకు ప్రభావితం కాని సేవల రంగాన్ని కూడా ప్రభావితం చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలతో వాణిజ్య సవాళ్లను ఆర్థికవ్యవస్థకు దన్నుగా నిలుస్తాయని భావిస్తున్నట్టు నివేదిక పేర్కొంది.

# రోజుకు 2.5 లీటర్ల నీరు తాగితే...



హైడ్రేటెడ్‌గా ఉండటానికి, మనం రోజూ 2 నుండి 3 లీటర్ల నీరు త్రాగాలి అని ఎప్పుడూ చెబుతుంటారు. ఇది మన మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరం. కొంతమంది డీటాక్స్ వాటర్ కూడా తాగుతారు. మనిషికి నీరు ఎంతో అవసరం. నీరు లేకపోతే మనం ఉండలేం. వైద్యులు కూడా పుష్కలంగా నీరు తాగాలని చెబుతారు. రోజుకు 2 నుంచి 3 లీటర్ల వరకు నీరు తాగాలని చెబుతారు. అయితే ఈ మొత్తం అందరికీ సరిపోతుందా..? లేదా అంతకంటే ఎక్కువ అవసరమా? అనే సందేహాలు చాలామందిలో ఉన్నాయి. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లోని ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రోహిత్ శర్మ ప్రకారం.. రోజుకు 2.5 లీటర్ల నీరు తాగడం సాధారణంగా సరిపోతుంది. అయితే ఇది వ్యక్తి శరీర బరువు, వయస్సు, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులు, వారి దైనందిన కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఉదాహరణకు.. ఎండాకాలంలో ఎక్కువ నీరు తాగడం అవసరం. అలాగే వ్యాయామం చేసేవారు లేదా శారీరకంగా ఎక్కువగా శ్రమించే వారికి కూడా ఎక్కువ నీరు అవసరం. నీటితో పాటు, పండ్లు, కూరగాయలు వంటి నీరు అధికంగా ఉండే ఆహారాలు కూడా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. మన శరీరం సహజంగానే విషపదార్థాలను బయటకు పంపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రక్రియను ముఖ్యంగా కాలేయం, జీర్ణ వ్యవస్థ నిర్వహిస్తాయి. కాబట్టి డీటాక్స్ పానీయాలు తప్పనిసరి కాదని వారు అంటున్నారు. ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం, సరైన మోతాదులో నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. డీటాక్స్ పానీయాల వల్ల బరువు తగ్గడం, ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, శాస్త్రీయంగా అవి ఇంకా పూర్తిగా నిరూపించబడలేదు. ఏదైనా డీటాక్స్ పానీయం తీసుకోవాలంటే ముందుగా నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది. రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు తాగడం ఒక సాధారణ వ్యక్తికి అనువైనది. కానీ చాలా తక్కువ నీరు తాగితే అలసట, తలనొప్పి, పొడి చర్మం వంటి సమస్యలు వస్తాయి. అదేవిధంగా శరీర అవసరాలకు మించి ఎక్కువ నీరు తాగడం కూడా ప్రమాదకరం. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను దెబ్బతీసి, వాంతులు, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, దాహం వేసినప్పుడు మాత్రమే కాకుండా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. అంతేకాకుండా మీకు మూత్రపిండాల సమస్యలు వంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, ఎంత నీరు తాగాలి అనే విషయంపై వైద్యుడిని సంప్రదించాలి.

# అరటి, ఆపిల్ బరువు తగ్గేందుకు ఏది మంచిది!



ఈ మధ్య చాలా మంది బరువు తగ్గాలని, స్లిమ్‌గా కనిపించాలని అనుకుంటున్నారు. ఇందుకోసం జిమ్ వెళ్లి వర్కౌట్స్ చేయడం, డైట్స్ ఫాలో అవడం చేస్తుంటారు. ఈ క్రమంలో బరువు తగ్గేందుకు కొన్ని రకాల పండ్లను కూడా ఎంపిక చేసుకుంటారు. వాటిలో అరటి, ఆపిల్ పండ్లు కూడా ఉన్నాయి. బరువు తగ్గాలనుకునే వారు తినే పండ్లలో అరటి, ఆపిల్ అనేవి అగ్రస్థానంలో ఉంటాయి. వేయిట్ లాస్ అవ్వాలనుకున్న చాలా మంది వ్యాయామం తర్వాత లేదా ముందు ఈ పండ్లను తీసుకుంటారు. కానీ బరువు తగ్గడానికి ఏది బాగా సరిపోతుంది? ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల నుండి కేలరీలు, చక్కెర వరకు, వాటిలోని పోషకాలను పోల్చి చూశాం. అధిక పోటాషియం: అరటి పండులో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది మీ శరీరానికి సూపర్ హీరో లాంటివి, వాటిలో అధిక పొటాషియం కంటెంట్ ఉండటం వల్ల ద్రవ సమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది, అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పరిశోధన ప్రకారం పొటాషియం స్ట్రోక్, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చూపిస్తుంది. అధిక ఫైబర్: అలాగే అరటిపండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి మిమ్మల్ని క్రమం తప్పకుండా, సంతృప్తికరంగా ఉంచుతాయి. కరిగే, కరగని ఫైబర్ రెండింటితో, అవి ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు సహాయపడుతాయి. ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలలో ఆ ఇబ్బందికరమైన స్పైక్‌లను నివారిస్తుంది. అరటిపండ్లు ప్రయాణంలో తినడానికి ఉత్తమమైన చిరుతిండి, ఇవి త్వరగా శక్తిని పెంచుకోవడానికి లేదా వ్యాయామం తర్వాత తినడానికి సరైనవి. అంతేకాకుండా, అవి చాలా తక్కువ ధరకే లభిస్తాయి. అలానే ప్రతిచోటా అందుబాటులో ఉంటాయి. అధిక ఫైబర్: ఆపిల్స్ ఫైబర్ కి పవర్ హౌస్, వీటిని తిన్నప్పుడు ఇవి మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.


# వీటిని వాడడం స్టార్ట్ చేస్తే..

## ఇక టూత్‌బ్రష్‌లకు గుడ్‌బై చెప్పాల్సిందే..



దంతాల ఆరోగ్యానికి టూత్‌పేస్ట్‌లు, బ్రెష్ వాడడం కంటే ప్రకృతిలో సహజంగా లభించే మూలికలు, వేప, వంటి చెట్ల కొమ్మలను ఉపయోగించడం ఉత్తమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని ఉపయోగించడం వలన ఆరోగ్యంతో పాటు తెల్లటి దంతాలు కూడా సొంత చేసుకోంచ్చుంటున్నారు. దంతాల ఆరోగ్యం కోసం మనం ఇప్పుడు ఎక్కువగా టూత్‌పేస్ట్‌లు బ్రెష్‌లు వాడుతున్నాం. కానీ దంతాలు పసుపు రంగులోకి మారడానికి, చిగుళ్ళు బలహీనపడటానికి ఇదే కారణమని చాలా మందికి తెలియదు. ఇవేవీ అందుబాటులో లేనప్పుడే మన పెద్దవాళ్లు ప్రకృతిలో సహజంగా దొరికే మూలకాలు, చెట్ల కొమ్మలతో పళ్లు శుభ్రం చేసుకునేవారు. కొన్ని గ్రామాల్లో, ఈ వేప, అకాసియా కర్రలను ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. కాబట్టి మనం కూడా మన పెద్దలు ఉపయోగించిన ఈ పద్ధతిని పాటిస్తే, మన దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.మనకు ప్రకృతిలో దొరికే మూలికల కర్రలతో దంతాలను శుభ్రంచేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నారు. వేప, అకాసియా లేదా కరంజా వంటి చెట్ల కర్రలతో తయారు చేయబడిన సహజ టూత్ బ్రష్‌లతో పళ్లు తోముకోవడం ద్వారా దంతాలు ప్రకాశవంతగా మెరవడంతోపలు దృడంగా మారుతాయి. అలాగే చిగుళ్ళకు మంచి మసాజ్ లభిస్తుంది. అంతేకాకుండా నోటిలో ఉన్న బ్యాక్టీరియా కూడా తొలగిపోతుంది. సహజ క్రిమినాశక: వేప, అకాసియా కర్రలు చేదుగా ఉంటాయి. కాబట్టి ఇవి యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిని నమలడం వల్ల ఫైబర్స్ దంతాల మధ్య చొచ్చుకుపోయి చిక్కుకున్న ఆహారం, ఫలకాన్ని తొలగిస్తాయి.అలాగే చిగుళ్ళను సున్నితంగా మసాజ్ చేస్తుంది, ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, చిగుళ్ళను కూడా బలపరుస్తుంది.పసుపు రంగు పోతుంది: ఈ ప్రకృతి మూలకాలను క్రమం తప్పకుండా వాడటం వల్ల దంతాల పళ్లపై ఉన్న పసుపు వర్ణం, పాచి తొలగిపోయి, తెల్లటి మెరిసే దంతాలను మీరు పొందుతారు. అలాగే ఈ కర్రలు నోటి దుర్వాసనను తొలగిస్తాయి.

# జామ క్యాన్సర్ బాధితులకు ఓ వరం..!



జామ పండు తినడానికి ఎంత రుచిగా ఉంటుందో.. ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుందని తరచూ మనం వింటూనే ఉంటాం..జామ పండు మాత్రమే కాదు, దాని ఆకులను తీసుకోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జామ పండులో చాలా సమస్యలను నయం చేసే శక్తి ఉంది. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. జామపండు నుండి తయారైన ఔషధం కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయడానికి కొత్త మార్గాన్ని అందించగలదని ఒక ముఖ్యమైన అధ్యయనం వెల్లడించింది. ఈ పరిశోధనను డెలావేర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు నిర్వహించారు. అన్నీ సరిగ్గా జరిగితే జామ చెట్ల నుండి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయగల ఔషధాన్ని త్వరలో అభివృద్ధి చేయవచ్చు అంటున్నారు పరిశోధకులు. అవును.. అమెరికాలోని డెలావేర్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో విప్లవాత్మక ఫలితాలను సాధించారు. ఈ పరిశోధన లక్షలాది మంది కాలేయ క్యాన్సర్ రోగులకు కొత్త ఆశను అందించింది. జామ మొక్కల నుండి పొందిన అణువులను ఉపయోగించి కాలేయ క్యాన్సర్‌కు చికిత్స చేయడానికి డెలావేర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఈ పరిశోధనకు కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ విలియం చెన్ నాయకత్వం వహించారు. అతని బృందం సహజ ఉత్పత్తి మొత్తం సంశ్లేషణ అనే ప్రక్రియను అభివృద్ధి చేసింది. ఈ ప్రక్రియ జామపండు అణువులను తక్కువ ఖర్చుతో, పెద్ద ఎత్తున ప్రయోగశాలలో పునఃసృష్టించడానికి వీలుకల్పిస్తుంది. ఈ పద్ధతి కాలేయ క్యాన్సర్ చికిత్సను చౌకగా, మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రస్తుతం, ఈ చికిత్స చాలా ఖరీదైనది. తక్కువ మనుగడ రేటును కలిగి ఉంది. ప్రకృతి నుండి తీసుకోబడిన మందులు చాలా కాలంగా ఆధునిక వైద్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఇందులో భాగంగానే సులభంగా అందుబాటులో ఉన్న రసాయనాలను ఉపయోగించి జామ అణువులను పునఃసృష్టించే సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది పరిశోధకులు ప్రయోగశాలలో తగినంత పరిమాణంలో ఈ అణువులను ఉత్పత్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. దీని వలన వైద్యపరంగా చికిత్సను సులభంగా తీసకోవచ్చు అంటున్నారు.. జామ మొక్క నుండి తక్కువ మొత్తంలో అణువులను తీసుకోవడం ద్వారా, దీనిని సంశ్లేషణ చేసి పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చు. అనేక చెట్లను నరికివేయవలసిన అవసరం కూడా ఉండని చెబుతున్నారు. జామకాయ నుండి తీసుకోబడిన అణువులను ఉపయోగించి కాలేయం, పిత్త వాహిక క్యాన్సర్‌లకు చికిత్స చేసే సామర్థ్యాన్ని డాక్టర్ చెన్ బృందం కనుగొంది.

# సిగరేట్ మానేస్తే డయాబెటిస్ నయమవుతుందా?



డయాబెటిస్ ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది శరీరం గ్లూకోజ్‌ను జీవక్రియ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ వ్యాధి ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. ఇందులో టైప్ 2 డయాబెటిస్ అత్యంత సాధారణ రకం. ఇది ప్రపంచవ్యాప్తంగా 95% కంటే ఎక్కువ కేసులకు కారణమవుతుంది. ఇక టైప్ 1 డయాబెటిస్ వంశపారంపర్యంగా వస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్ జీవనశైలి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతుంది. ఆసియన్ హాస్పిటల్‌లోని సీనియర్ వైద్యుడు డాక్టర్ సందీప్ ఖర్బ్ దీని గురించి మాట్లాడుతూ.. ధూమపానం వల్ల డయాబెటిస్ ప్రమాదం ఎలా పెరుగుతుందో వివరించారు. ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం 30 నుంచి 40 శాతం ఎక్కువని ఆయన అన్నారు. సిగరెట్ రసాయనాలు కణాలను దెబ్బతీస్తాయని, వాపుకు కారణమవుతాయని, రక్తంలో చక్కెరను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తాయని ఆయన వివరించారు. ధూమపానం మధుమేహ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. మధుమేహం ఉన్నవారు ధూమపానం చేస్తే.. వారికి గుండె సమస్యలు, అధిక రక్తపోటు, మూత్రపిండాలు దెబ్బతినడం, అంధత్వం, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల అవయవాలు విచ్ఛేదనం అయ్యే అవకాశం ఉందని డాక్టర్ ఖర్బ్ హెచ్చరిస్తున్నారు. ధూమపానం మానేసిన 8 వారాలలోనే ఇన్సులిన్ మరింత సమర్థవంతంగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని పరిశోధనలో తేలింది. ధూమపానం మానేయడం వల్ల మధుమేహం నయం కాకపోయినా, శరీరాన్ని వ్యాధి నుంచి దూరంగా ఉంచడంలో, సంబంధిత ప్రాణాంతక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

## డ్రాకులా కామెడీలో రష్మిక మందన్న



యానిమల్, చావా బ్లాక్ బస్టర్ల పుణ్యమాని హీరోయిన్ రష్మిక మందన్న నార్త్ ఆడియన్స్ కి కూడా బాగా సుపరిచితురాలయ్యింది. సల్మాన్ ఖాన్ సికందర్ డిజాస్టర్ అయినా అవకాశాలకు లోటు లేదు కానీ అక్టోబర్ లో తను నటించిన తమ్మా విడుదల కానుంది. స్త్రీ, స్త్రీ 2, భేడియా, ముంజ్యా నిర్మించిన మాడాక్ నిర్మాణ సంస్థ కావడంతో అంచనాలు బాగానే ఉండబోతున్నాయి. అందులోనూ హారర్ సిరీస్ కాబట్టి మినిమమ్ గ్యారెంటీ అనే నమ్మకం బయ్యర్లలో ఉంటుంది. ఆదిత్య సర్పోదర్ దర్శకత్వం వహించిన తమ్మాలో ఆయుష్మాన్ ఖురానా హీరో కాగా నవాజుద్దీన్ సిద్దిక్ కీలకమైన విలన్ పాత్ర చేస్తున్నాడు. ఇవాళ ట్రైలర్ వచ్చింది.కథేంటో అరటిపండు ఒలిచినట్టు చెప్పేశారు. వేల సంవత్సరాల వెనుక నుంచి వచ్చిన ఒక డ్రాకులా మెల్లగా మనుషుల్లో చేరుతుంది. ఆడపిల్ల రూపంలో కనిపించిన ఈమెను చూసి హీరో ఇష్టపడతాడు. కట్ చేస్తే అతనూ డ్రాకులాగా హఠాత్తుగా పళ్ళు పదునుగా మారిపోయి అవతలి వాళ్ళను భయపెడుతూ ఉంటాడు. ప్రియురాలి వల్లే ఈ పరిస్థితి వచ్చినా ఆమెను వదులుకోలేనంత ప్రేమిస్తాడు. అసలు ప్రమాదం అక్కడి నుంచి మొదలవుతుంది. లవర్ మంచితనాన్ని ఆమె అర్థం చేసుకున్నా భూమిని నాశనం చేసే లక్ష్యంతో ఉన్న ఒక దుర్మార్గుడు వీళ్లకు అడ్డుగా నిలుస్తాడు. ఆ తర్వాత జరిగేది థియేటర్లలో చూడాలి. డ్రాకులా సిరీస్ కు హాలీవుడ్ లో చాలా క్రేజ్ ఉంది. ఈ ఫ్రాంచైజ్ లో ఎప్పుడు సినిమా వచ్చినా ఖచ్చితంగా చూసే ఆడియన్స్ ఉంటారు. కాకపోతే అవన్నీ సీరియస్ గా జరుగుతాయి. కానీ తమ్మలో డ్రాకులాతో కామెడీలు చేయించారు. మాడాక్ నిర్మిస్తున్న హారర్ సినిమాలన్నీ ఒక యునివర్స్ గా మారుస్తున్నారు. అన్ని దెయ్యాలు, విచిత్ర జంతువులు ఇంకో రెండు మూడు సంవత్సరాల తర్వాత చివరి భాగంలో కలుస్తాయి. అందుకే తమ్మలో స్త్రీ, భేడియా రెఫరెన్సులు వాడేశారు. రెగ్యులర్ గ్లామర్ పాత్రలకు భిన్నంగా రష్మిక మందన్న ఎంచుకున్న ఈ కొత్త జానర్ తనకు ఎలాంటి ఫలితం ఇవ్వనుందో అక్టోబర్ 21

## ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి



బాలీవుడ్ యంగ్ బ్యూటీ సోనమ్ బజ్వా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో తీరక లేకుండా గడుపుతోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న సినిమాల్లో 'నిక్కాజలిదార్–4' ఒకటి. ఈ సినిమా 'నిక్కాజలిదార్–3'కు సీక్వెల్‌గా రాబోతుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి సిమెర్జిత్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. రెజ్లింగ్ పై ఆసక్తి లేని ఓ పంజాబీ వ్యక్తి, ఉత్సాహభరితమైన హర్యాన్వీ స్త్రీని కలిస్తాడు. పరిచయం కాస్త ప్రేమగా మారిన తర్వాత తన ప్రపంచం మారిపోయినట్లుగా గ్రహిస్తాడు. వారు ప్రేమలో పడిన తర్వాత ఏం జరిగింది ఎలాంటి.. ప్రమాదాలు ఎదుర్కొన్నారనేది ఈ మూవీ కథ. దీనిని గున్బీర్ సింగ్ సిద్ధూ, మన్మోర్డ్ సిద్ధూ, అమ్రీత్ షేర్ సింగ్, రాంనీత్ షేర్ సింగ్ నిర్మిస్తున్నారు. ఇందులో సోనమ్ అమ్మీ విర్క్, నిర్మల రిషి, నిషా బానో, సోనియా కౌర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన సోనమ్ వరుస అప్డేట్స్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈక్రమంలో.. తాజాగా, సోనమ్ బజ్వా 'నిక్కాజలిదార్–4'చిత్రానికి సంబంధించిన ఓ ప్రేమ పాట రాబోతున్నట్లు ప్రకటించింది. "సెప్టెంబర్ 28న విడుదలవుతున్న మా సినిమా పాటతో ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి. మీ హృదయాన్ని వెచ్చదనంతో నింపే మనోహరమైన ఈ సాంగ్‌ను మీ ప్లే లిస్ట్‌లో చేర్చుకోండి" అనే క్యాప్షన్ జత చేసింది.

## ఐపీఎల్‌లో ముంబై తరపున తనకు అవకాశం ఇవ్వాలన్న గవాస్కర్


భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆడాలనే తన సరదా కోరికను బయటపెట్టారు. ముంబై ఇండియన్స్ జట్టులో తనకు అవకాశం ఇవ్వాలంటూ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ఆయన కోరారు. ఆసియా కప్ 2025 సందర్భంగా కామెంటరీ బాక్స్‌లో జరిగిన ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రస్తుతం యూఏఈలో జరుగుతున్న ఆసియా కప్‌కు సునీల్ గవాస్కర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్–4 మ్యాచ్ ముగిసిన అనంతరం ఆయన హార్దిక్ పాండ్యాతో మాట్లాడారు. ఈ సంభాషణ గురించి బ్రాడ్‌కాస్టర్ హోస్ట్ గౌరవ్ కపూర్ ప్రశ్నించగా, గవాస్కర్ తనదైన శైలిలో చమత్కరించారు. "హార్దిక్ నాతో మాట్లాడుతూ మీరు చాలా ఫిట్‌గా కనిపిస్తున్నారని అన్నాడు. దానికి నేను, 'అలా అయితే, నన్ను ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకో' అని అడిగాను. అందుకు హార్దిక్ కూడా సరేనన్నాడు" అని సన్నీ నవ్వుతూ చెప్పారు. ఈ సంభాషణ జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కూడా కలుగజేసుకోవడంతో కామెంటరీ బాక్స్‌లో నవ్వులు విరిశాయి.సునీల్ గవాస్కర్ భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను గెలిచిన భారత జట్టులో ఆయన కీలక సభ్యుడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకున్న మొట్టమొదటి భారత బ్యాటర్‌గా గవాస్కర్ రికార్డు సృష్టించారు. తన కెరీర్‌లో 125 టెస్టులు ఆడి 34 సెంచరీలతో 10,122 పరుగులు చేశారు. క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత కామెంటేటర్‌గా మారి, తన విశ్లేషణలతో, హాస్య చతురతతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు.ఇక ఆసియా కప్‌లో టీమిండియా అద్భుతంగా రాణిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరగనున్న తుదిపోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

# ఓటీటీలోకి రాబోతున్న 'మదరాసి'




కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్, రుక్మిణి వసంత్ కాంబోలో వచ్చిన లేటెస్ట్ మూవీ 'మదరాసి'. ఈ చిత్రాన్ని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ మూవీలో విద్యుత్, బీజు మీనన్ కీలక పాత్రలో కనిపించారు. శ్రీలక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని శ్రీలక్ష్మీ ప్రసాద్ నిర్మించారు. భారీ అంచనాల మధ్య ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్స్‌లోకి వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 'మదరాసి' చిత్రం నెలరోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈ విషయాన్ని ప్రముఖ సంస్థ అధికారికంగా ప్రకటించింది. 'మదరాసి' సినిమాకు సంబంధించిన ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ సొంతం చేసుకోగా.. అక్టోబర్ 1 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "ఒక పిచ్చి ప్రయాణానికి సిద్ధంగా ఉండండి. 'మదరాసి'మీ ముందుకు రాబోతుంది. థియేటర్స్‌లో మిస్ అయిన వారు మా చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయండి" అనే క్యాప్షన్ జత చేశారు. అలాగే హీరో శివకార్తికేయన్‌తో అనౌన్స్ చేయించిన వీడియోను షేర్ చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులు ఫుల్ ఖుషీ అవుతూ.. సూపర్ ఎగ్జైటెడ్ అని కామెంట్లు పెడుతున్నారు.

# అప్పుల్లో కూరుకుపోయిన సిద్ధూ జొన్నలగడ్డ..?



డీజే టిల్లు సినిమాతో బంపర్ హిట్లు అందుకున్న హీరో సిద్ధు జొన్నలగడ్డ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ప్రతి సీన్ లో నవ్వు తెప్పించే... హీరో సిద్ధు జొన్నలగడ్డ ఇప్పుడు కష్టాల్లో ఉన్నారట. పీకల్లోతు అప్పుల్లో ఉన్నాడని అతనిపై వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం జాక్ సినిమా అని తెలుస్తోంది. ఈ సినిమా ఫ్లాప్ కావడంతో... తీసుకున్న రెమ్యూనరేషన్ వెనక్కి తిరిగి ఇచ్చేసాడట సిద్ధు జొన్నలగడ్డ. అయితే ఆ రెమ్యూనరేషన్ వెనక్కి ఇచ్చేందుకు...బ్యాంక్ లో లోన్ తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ విషయం ఇప్పుడు వైరల్ గా మారింది. దాదాపు రూ. 4. 75 కోట్ల రెమ్యూనరేషన్ ఇచ్చాడట హీరో సిద్ధు జొన్నలగడ్డ. తన వల్ల నిర్మాత నష్టపోకూడదన్న ముఖ్య ఉద్దేశ్యంతో... సిద్ధు ఈ నిర్ణయం తీసుకున్నాడట. ఇక తన దగ్గర డబ్బులు లేకపోవడంతో.. బ్యాంక్ లో లోన్ తీసుకున్నాడట. ఆ అప్పు ఇంకా తెగలేదని సమాచారం. కాగా హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన జాక్ సినిమా ఈ ఏడాది ఏప్రిల్ లో రిలీజ్ అయింది. ఈ సినిమాకు భాస్కర్ దర్శకుడు.

## ఫైనల్ పోరులో పాక్‌ను వణికించిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ!



ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఈ ఫైనల్ పోరులో భారత్ తన దాయాది పాకిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది.తిలక్ వర్మ అద్భుత పోరాటం...భారత జట్టు 147 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 20 పరుగులకే కీలకమైన 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఓపెనర్లు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి అనుభవజ్ఞులు విఫలమైన సమయంలో ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ పై తీవ్రమైన ఒత్తిడి నెలకొంది. ఈ కీలక సమయంలో తిలక్ భయపడకుండా, తన సహజ సిద్ధమైన ఆటను ప్రదర్శించాడు.ఈ విజయంతో టీమ్ ఇండియా రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్ అంతటా అజేయంగా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు, ఈ కీలక విజయాన్ని సొంతం చేసుకుంది.







Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com